



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 11 సెప్టెంబర్ 2025 పేజీలు 8




## నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు వారిని వెనక్కి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం

### ఎంపీ వల్లభనేని బాలశౌరి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మన పక్కనే ఉన్న పొరుగు దేశం నేపాల్ లో ఏర్పడిన సంక్షోభంలో చిక్కుకున్న మన తెలుగు వారిని వనక్కి తెసుకోచ్చేందుకు విదేశాంగ శాఖతో సమన్వయం చేయాలనీ జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి 2

## క్రీడల్లో నెం.1గా ఎన్టీఆర్ జిల్లాను నిలబెట్టాలి

- స్వర్ణాంధ్ర స్పోర్ట్స్ విజన్ స్ఫూర్తిగా ముందడుగు వేద్దాం
- వనరులను సద్వినియోగం చేసుకోవాలి




- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరిచేందుకు, ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి క్రీడలు దోహదం చేస్తాయని.. సాంస్కృతిక, సామాజిక అంతరాలను తొలగించేందుకు ఉపయోగపడతాయని, రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణాంధ్ర స్పోర్ట్స్ విజన్‌కు అనుగుణంగా సమష్టి కృషితో ఎన్టీఆర్ జిల్లాను క్రీడల్లో నెం.1గా నిలబెడదామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటుచేసిన జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మన క్రీడాకారులు పతకాలు సాధించేందేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, క్రీడా విధానం విశిష్టతను ఔత్సాహికులకు వివరించేందుకు ఇగ్నైట్ సెల్‌లో అందుబాటులో ఉంచిన ప్రచార సామగ్రితోపాటు వాటర్ స్పోర్ట్స్, ఆర్చరీ, టేబుల్ టెన్నిస్, బాక్సింగ్ తదితర క్రీడలకు సంబంధించిన సామగ్రిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

## విద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- హాస్టల్ పరిసరాలు పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాలి
- ఏ.కొండూరు జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు సంక్షేమ అధికారులు తల్లిదండ్రులతో సమానమని మెరుగైన విద్య బోదన అందించడంతో పాటు ఆరోగ్యం క్రమశిక్షణ పై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా అన్నారు. ఏ. కొండూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) బుధవారం జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాలలో వందలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్ సంక్షేమ అధికారులపై ఆదారిపడి ఉంటుందన్నారు. అధికారులు అత్యంత భాధ్యతతో విద్య ఆరోగ్యం క్రమశిక్షణ వంటి విషయాలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా వసతి గృహ మిగతా 2లో

## 2 రోజుల్లో జిల్లాకు 4,400 మెట్రిక్ టన్నుల యూరియా

### రైతులు ఎవరు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలి..

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాకు 4,400 మెట్రిక్ టన్నుల యూరియా రెండు రోజుల్లో రానుందని, రైతులు ఎవరు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని, అందరికీ కావలసినంత యూరియా సరఫరా చేస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెల్లడించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో యూరియా స్థితిగతులపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సెప్టెంబర్ 1వ తేదీ నుండి ఇప్పటివరకు 4380 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు వచ్చిందన్నారు. మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## క్రీడల్లో నెం.1గా ఎన్‌టీఆర్ జిల్లాను నిలబెట్టాలి




కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్రంలో శక్తివంతమైన క్రీడా ఆవరణ వ్యవస్థను సృష్టించేందుకు, ప్రతిభను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచే స్తోందన్నారు. 2029 నాటికి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో, అ త్యాధునిక శిక్షణతో క్రీడా రాజధానిగా తీర్చిదిద్దేందుకు, క్రీడా నైపుణ్యం, కొత్త ఆవిష్కరణల్లో ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపుతోందన్నారు. ఒలింపిక్స్, కామన్వెల్త్, ఆసియా క్రీడలు, ఖేలో ఇండియా వంటి జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో పతకాలు సాధించే మన క్రీడాకారులకు భారీ నజరానాలతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వనరులను సద్వినియోగం చేసుకొని క్రీడాకారులు జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. కోచ్‌లు కూడా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఏ అజీజ్, వివిధ క్రీడల కోచ్‌లు పి.రవికుమార్, కె.భాస్కర్, కె.జగదీష్, ఎస్.సంతోష్ కుమార్, ఎస్కే రియాజ్, ఎస్కే ముంతాజ్ బేగం, కె.స్వామి, కె.చిరంజీవి, నాగేశ్వరరావు, డీఎస్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు వారిని వెనక్కి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం



పవన్ కళ్యాణ్ ఆదేశించారని, అందుకనే అనంతపురంలో జరుగుతున్న సూపర్ సిక్స్ సభకు బయలుదేరి కూడా వెనక్కి వచ్చి విదేశాంగ శాఖతో సమన్వయం చేస్తున్నామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు, లోక సభలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ వల్లభనేని బాలశౌరి ఒక ప్రకటనలో తెలిపారు. నేపాల్‌లో జరుగుతున్న పరిస్థితులపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారని, ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు సుమారుగా 200 పైగా తెలుగువారు నేపాల్ లో చిక్కుకున్నట్లు తెలుస్తోందని తెలిపారు. వీరికోసం నిరంతరం భారత విదేశాంగ శాఖ అధికారులతో సంప్రదింపులు జరుగుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఢిల్లీ లోని ఎపి భవన్ అధికారి అర్జా శ్రీకాంత్ తో పరిస్థితులను సమీక్షిస్తున్నారని అన్నారు. నేపాల్ లో చిక్కుకున్న తెలుగు వారిని రక్షించేందుకు మన దేశ విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ ని ప్రత్యేకంగా కోరడం జరిగిందని, వారి సహాయంతో తెలుగు వారిని గుర్తించి వారి వారి స్వస్థలాలకు పంపడానికి తగిన చర్యలు రాష్ట్ర ప్రభుత్వ సాయంతో చేపట్టడం జరుగుతుందని చెప్పారు.

## 2 రోజుల్లో జిల్లాకు 4,400 మెట్రిక్ టన్నుల యూరియా



ఆ యూరియాను రైతులకు ఇప్పటికే పంపిణీ చేస్తున్నామన్నారు. గురువారం మరో 2,600 మెట్రిక్ టన్నులు, ఎల్లుండి శుక్రవారం మరో 1,800 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానుందన్నారు. ఆ తర్వాత కూడా నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు యూరియా కేటాయింపులు చేసి పంపిస్తోందన్నారు. జిల్లాలోని రైతులెవరు కూడా యూరియా కొరత ఉందని ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని జిల్లా యంత్రాంగానికి అన్ని విధాల సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్, వ్యవసాయ శాఖ డిడి మనోహర్ రావు, ఏ డి మనిధర్, ఏవో శాంత తదితరులు పాల్గొన్నారు.

# విద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ







(మొదటిపేజీ తరువాయి)

నిర్వహణలో పచ్చదనం, పరిశుభ్రత, పారిశుద్యానికి అత్యంత ప్రాదాన్యతనిచ్చి నిర్వహించినప్పుడు విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి ఆరోగ్యంతో పాటు మెరుగైన విద్యను అభ్యసించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు వసతి గృహాలలో కిచెన్ షెడ్ల నిర్వహణను నిశితంగా పరిశీలించాలని ప్రతి వసతి గృహంలోను ఎటిఎం కిచెన్ గార్డెన్‌ను నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఇందుకు మెడికల్ అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు తాగునీటిని సరఫరా చేసే ఆర్వో ప్లాంట్‌లు, ఓవర్ హెడ్ ట్యాంకు లను ఎప్పటికప్పుడు శుభ్రపరచి ట్యాంకులపై మూతలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్ మరమత్తులకు సంబంధించి తగు ప్రతిపాదనలు సమర్పిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు గ్రీన్ పాస్‌పోర్టు ద్వారా మొక్కలు నాటి సంరక్షించే భాధ్యతను అప్పగించాలన్నారు. విద్యార్థులను కనబిడ్డలవలే భావించి వసతి గృహ సంక్షేమ అధికారి ప్రతి రోజు తప్పక విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని పిల్లల పట్ల మక్కువతో ప్రేమను పంచుతూ క్రమశిక్షణను నేర్పించాలన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు, చెడు అలావాట్ల దరికి చేరకుండా అప్రమత్తతతో నిరంతరం ప్రర్యవేక్షించాలన్నారు. ఇకపై వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని.. ఆలసత్వం వహిస్తే సహించబోనని... నిర్వహణలో లోపాలను గుర్తిస్తే చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు.

అనంతరం విద్యార్థినుల హాజరు రికార్డులు, తరగతి గదుల బోధన పరిస్థితులు, వసతి గృహం, వంటశాల, ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి వసతి గృహంలో అధికారులు అందిస్తున్న విద్య, ఆహారం, వసతి సంబంధిత అనుభవాలను తెలుసుకున్నారు. విద్యార్థినులు ధైర్యంగా చదువుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బందికి బోధన నాణ్యతపై పలు సూచనలు చేశారు. బోధన మెరుగుపరచడం, పాఠశాల నిర్వహణలో క్రమశిక్షణ పాటించడం, విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియా సూచించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్‌డివో కె. మాధవి, తహాశీల్దార్ కె. లక్ష్మీ, ఎంపిడివో ఎస్. శ్రీనివాసరావు, ఎంఇవో కె. కేశవరావు హాస్టల్ ఎస్‌వో శ్యామల, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





## దసరా శరన్నవరాత్రి, విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాల సందర్భంగా సమన్వయ సమావేశం



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రి, విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలను పురస్కరించుకుని బుధవారం పోలీసు కమిషనర్ వారి కార్యలయంలో ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అధ్యక్షతన నగరంలోని అన్నీ రాజకీయ పార్టీలు, వివిద రంగాలకు చెందిన సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని యూనియన్స్ ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ నేపధ్యంలో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఆదునిక టెక్నాలజీని ఉపయోగించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా త్వరిత గతిన అమ్మవారి దర్శనం జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండే విధంగా హోల్డింగ్ ఏరియాలను ఏర్పాటు చేస్తూ పటిష్టమైన బంధోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ దసరా శరన్నవరాత్రి ఉత్స వాల సంధర్భంగా సిబ్బంది అంధరూ బంధోబస్త్ విధులలో నిమగ్నమై ఉంటా రు కావున అన్ని రాజకీయ వివిద రంగాలకు చెందిన సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, అన్నియూనియన్స్ వారు ఈ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో తమ తమ సంస్థల కార్యక్రమాలను వాయిదా వేసుకుని మన రాష్ట్ర పండుగ అయిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగే విధంగా పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ సంధర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ నగరంలో సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసి నేరాలను అదుపులోనికి తీసుకు వచ్చారని, అదే విధంగా ఆదునిక సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించుకుని తక్కువ సమయంలో నేరస్తులను గుర్తించి వారిని అరెస్టు చేయడంతోపాటు బాధితులకు స్వాంతన చేకూరేలాగా చర్యలు తీసుకొంటున్నా రని, సైబర్ నేరాలను జరుగకుండా అన్ని విధాలుగా ప్రజలకు అవగాహన కల్పించి విజయవాడ నగరంలో సైబర్ నేరాలు జరగకుండా కట్టడి చేశారని కొనియాడారు. అదే విధంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను, విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని, దానికోసం పోలీసు వారికి పూర్తిగా సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమాలు ఘనంగా జరగడాని తమ వంతు సహకారంగా స్వచ్ఛంధంగా పాల్గొని సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. అడ్మిన్ కె.జి.వి.సరిత, ఏ.డి.సి.పి. జి.రామకృష్ణ, పశ్చిమ ఏ.సి.పి ఎన్.వి.దుర్గా రావు, ఎస్.బి.ఇన్స్పెక్టర్లు పి.సత్యానందం, డి.వి.రమణ, అన్నీ రాజకీయ పార్టీలు, వివిద రంగాలకు చెందిన సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని యూనియన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆసియా కప్‌లో గోల్డ్ స్పాన్సర్‌గా వ్యవహరించనున్న హైయర్ ఇండియా




**విజయవాడ మేజర్ న్యూస్ :** వరుసగా 16 ఏళ్ల పాటు భారతదేశంలో నంబర్ 1 హోమ్ అప్లయన్సెస్ బ్రాండ్ గా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న సంస్థ హైయర్ ఇండియా. ఎన్నో ఏళ్లుగా భారతీయ వినియోగదారులకు అద్భుతమైన ఉత్పత్తులు అందిస్తోన్న హైయర్ ఇండియా... ఇప్పుడు ప్రతిష్ఠాత్మక ఆసియా కప్ 2025లో గోల్డ్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోందని హైయర్ అప్లయెన్సెస్ ఇండియా అధ్యక్షుడు ఎన్ఎస్ సతీష్ తెలిపారు. క్రికెట్ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధ క్రీడ కావడంతో, ఈ భాగస్వామ్యం స్పోర్ట్ ఓ టైన్‌మెంట్ మార్కెటింగ్ పట్ల హైయర్ యొక్క దీర్ఘకాలిక నిబద్ధతను బలోపేతం చేస్తుందన్నారు. దీనిద్వారా ప్రీమియం, యువ, క్రీడా అవగాహన ఉన్న వినియోగదారులతో సంబంధాన్ని మరింతగా పెంచుకోవడానికి కీలకమైన వ్యూహంలో భాగంగా భావించవచ్చు అన్నారు. భారతదేశంలో క్రికెట్ కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు అంతకంటే ఎక్కువ. అత్యంత భావోద్వేగం కలిగిన క్రీడగా రూపాంతరం చెందుతున్నప్పుడు క్రికెట్ ఇప్పుడు లక్షలాది మందిని ఏకం చేస్తుందన్నారు. ఈ కల్చరల్ ప్రాముఖ్యతను గుర్తించి హైయర్ వ్యూహాత్మకంగా మార్క్యూ టోర్నమెంట్‌లలో పెట్టుబడి పెట్టింది. ఇది క్రీడ యొక్క థ్రిల్‌ను ఆకర్షణీయమైన వినోదంతో మిళితం చేసే ఒక ప్రధాన మార్కెటింగ్ వ్యూహం. ఇది లీనమయ్యే, చిరస్మరణీయమైన వినియోగదారు అనుభవాలను అందిస్తుందన్నారు. ఆసియా కప్ లో భాగస్వామ్యం కావడం వల్ల హైయర్ ఇండియా లక్షలాది మంది క్రికెట్ ఔత్సాహికుల మధ్య తన పరిధిని మరింత విస్తరిస్తుంది. అదే సమయంలో వినూత్నమైన, వినియోగదారు–మొదటి బ్రాండ్‌గా తన స్థానాన్ని బలోపేతం చేస్తుందని చెప్పారు. ఆసియా కప్ 2025తో హైయర్ ఇండియా అనుబంధం భారతదేశ సాంస్కృతిక నిర్మాణంలో లోతుగా పొందుపరచబడి ఉందని, ఈ భాగస్వామ్యంలో భాగంగా, హైయర్ ఇండియా స్టేడియంలలో ప్రముఖ ఆన్ గ్రౌండ్ ఉనికిని, బ్రాండ్ విజువలిటీని పొందుతుంది. ఈ టోర్నీ అంతటా అధిక ప్రభావ టచ్‌పాయింట్‌లలో దాని బ్రాండ్‌ను వ్యూహాత్మకంగా ఉంచుతుందన్నారు. పెరిమీటర్ అడ్వర్టైజింగ్, బిగ్ స్క్రీన్ ఇంటిగ్రేషన్ల నుండి ఇమ్మర్సివ్ ఇన్ స్టేడియా యాక్టివేషన్ల వరకు, అభిమానులను నేరుగా నిమగ్నం చేయడానికి, ప్రతి మ్యాచ్‌లో కమాండింగ్ బ్రాండ్ ఉనికిని బలోపేతం చేయడానికి హైయర్ ఆసియా కప్ 2025 యొక్క విద్యుదీకరణ శక్తిని ఉపయోగించుకుంటుందని చెప్పారు.

# సాంఘీక సంక్షేమ శాఖ ద్వారా కృష్ణారావు విశిష్ట సేవలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సాంఘీక సంక్షేమ శాఖ ద్వారా మండలి వెంకట కృష్ణారావు అందించిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలలో భాగంగా బుధవారం స్థానిక వంతెన సెంటర్లో మండలి విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ రాజనాల వీరబాబులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1972లోనే కృష్ణారావు ఏకగ్రీవంగా ఎమ్మెల్యేగా ఎన్నికై, నాటి ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు మంత్రివర్గంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ, మత్స్య శాఖ మంత్రిగా నూతన పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల కమిటీ, గాంధీక్షేత్రం కమిటీ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షులు మాదివాడ రత్నారావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, కూటమి నాయకులు బండే రాఘవ, సిద్ధినేని అశోక్ నాయుడు, ఘంటసాల కన్నయ్య, బచ్చు శ్రీహరి, అన్నపరెడ్డి రామదాసు, యలవర్తి చిన్నా, ముళ్లపూడి శ్రీను, మొగల్ మురాద్ బేగ్, వాహేదుల్లా, గుగ్గిలం శ్యాంకుమార్, లుక్కా శ్రీను, కాగిత రామారావు, మెగావత్ గోపీ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిగా ఆర్థిక సాయం



తోటవల్లూరు మేజర్ న్యూస్ : పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు పి4 కార్యక్రమంలో భాగంగా రొయ్యూరు గ్రామానికి చెందిన తెల్లాకుల మోహన్ ఆకాష్ ఆపరేషన్ నిమిత్తం తోట్లవల్లూరు మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లుక్కా వెంకటరమణ, విద్యా కమిటీ చైర్మన్ మోటూరి అనిల్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ లుక్కా రేణుకారావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు లుక్కా ఓంకార్ మూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మగడ్డ రాకేష్, బేతపూడి చిన్న, లుక్కా గోపాలరావు, చప్పిడి చంద్రం, ఉప్పులూరి గోపాలకృష్ణ, లుక్కా వెంకటేశ్వరరావు, వనాభత్తిన శ్రీనివాసరావు, నల్లజర్ల వాసు తదితరులతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం - ఆరోగ్యంపై కిశోర బాలికలకు అవగాహన



**గుడ్లవల్లేరు సెప్టెంబరు 10 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామంలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కిశోర బాలికలకు పౌష్టికాహారం - ఆరోగ్యం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ గుడ్లవల్లేరు సెక్టార్ సూపర్వైజర్ నసీరున్నీసా మాట్లాడుతూ బాలికలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కల్గిన జామ, బొప్పాయి, ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవాలని, రాగిలడ్డు, చిక్కీలు ఎక్కువగా తీసుకోవడం వలన ఆరోగ్యం చాల మంచిగా ఉండి అందరూ బాగా చదువుకుని మంచి పౌరులుగా తీర్చబడతారని తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు కె. నక్షత్రం, ఎ. జ్యోతి, పి. ఉషారాణి ఎస్.శివనాగలక్ష్మి, పి.వెం కటేశ్వరమ్మ, ఎమ్.లక్ష్మీశ్వరి, ఆశా వాలంటరీలు, మణి, లక్ష్మి, పాల్గొన్నారు.



## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కైలే



పమిడిముక్కల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వేరువేరు గ్రామాలలో వివిధ కారణాలవల్ల చనిపోయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తల కుటుంబాలను మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పరామర్శించారు. మంటాడ శివారు రెడ్డిపాలెం గ్రామంలో కనపర్తి కోటేశ్వరరావు, బొల్లెద్దు నాగేశ్వరరావులు మృతి చెందగా వారి పార్థివదేహాలను సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కపిలేశ్వరపురం గ్రామం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కళ్యాణ్ తండ్రి అనారోగ్యం కారణంగా స్వర్గస్తులు కాగా ఆయన పార్థివదేహాని కి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. చివరగా గురజాడ గ్రామం లో మట్టా రాజకుమారి అనారోగ్యం కారణంతో మృతి చెందగా ఆమె పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. రాజకుమారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కైలే అనిల్ కుమార్ తో పాటు మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పూల డిజైన్‌తో శాంసంగ్ కొత్త సింగిల్ డోర్ రిఫ్రిజిరేటర్ల శ్రేణి

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, సరసమైన, స్టైలిష్ రిఫ్రిజిరేటర్ల కోసం చూస్తున్న భారతీయ గృహాల అవసరాలను తీర్చడానికి రూపొందించిన తన తాజా 183 లీటర్ల సామర్థ్యం గల సింగిల్ డోర్ రిఫ్రిజిరేటర్ శ్రేణిని ప్రారంభించినట్లు ప్రకటించింది. రెండు పూల నమూనాలు, బెగోనియా, వైల్డ్ లిలీలలో ఎనిమిది కొత్త మోడళ్లతో, ఈ కొత్త సింగిల్ డోర్ రిఫ్రిజిరేటర్లు ఎరుపు, నీలం రంగుల్లో, 3 స్టార్, 5 స్టార్ ఎనర్జీ రేటింగ్‌లలో అందుబాటులో ఉన్నాయి. ఈ కొత్త లైనప్ అద్భుతమైన డిజైన్, అధునాతన ఫీచర్లు, ఉన్నతమైన మన్నికను మిళితం చేస్తుంది. సౌందర్యాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన ఈ కొత్త సింగిల్ డోర్ శ్రేణి, ఆధునిక భారతీయ గృహాల కోసం ప్రత్యేకంగా తయారు చేయబడింది. సొగసైన గ్రాండే డోర్ డిజైన్ బార్ హ్యాండిల్‌తో అనుకూలమైన వినియోగంతో పాటు ప్రీమియం అనుభూతిని ఇది నిర్ధారిస్తుంది

## చలో లేబర్ కమిషన్ ఆఫీస్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈనెల 15న రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కమిటీ ఆదేశాల మేరకు టిడిపి తన ఎన్నికల మేనిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 15వ తేదీన లేబర్ కమిషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవనిగడ్డలో భవన నిర్మాణ కార్మికులు ధర్నా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు మండల కార్యదర్శి యాసం శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు మాదాసు కుమార్, మండల కమిటీ సభ్యులు బండారు భూషయ్య బండ్రెడ్డి సురేష్, రాజనాల వీరాంజనేయులు, మాదాసు చిన్న తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహించకండి




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బాల్యవివాహాలు చట్టరిత్యా న్యాయమని వాటిని ఎవరూ కూడా ప్రోత్సహించవద్దని సర్పంచ్ డాక్టర్ దాసరి విజయ్ కుమార్ చెప్పారు. బుధవారం పులిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలలో తెలిసి తెలియక ఆర్థిక పరిస్థితులను బట్టి 18 సంవత్సరాలు లోపు పిల్లలకు వివాహాలు చేస్తున్నారని అటువంటి సంఘటనలు గుర్తించిన వెంటనే పంచాయతీ కార్యాలయంలో గాని, ఐ సి డి ఎస్ అధికారులకు, మహిళా సంఘాలకు తెలియజేయాలని సర్పంచ్ కోరారు. బాల్య వివాహాలు చేయడం చట్టరిత్య నేరమని తల్లిదండ్రులు, గ్రామస్తులు ఈ విషయాన్ని గమనించాల్నారు. వాసవ్య మహిళా మండలి ఉషారాణి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహాలు చేయడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తి వారికే కాకుండా వారికి పుట్టే పిల్లలకు కూడా అనేక సమస్యలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో బి.అనిత,మండల కోఆర్డినేటర్ సిహెచ్ శాంతి, సచివాలయ ఉద్యోగులు, స్కూల్ టీచర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పదోన్నతి పొందిన సిబ్బందిని అభినందించిన ఎస్పీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 1989 సంవత్సరం బ్యాచ్కు చెందిన ముగ్గురు ఎ ఎస్ ఐలు సబ్-ఇన్స్పెక్టర్ లుగా పదోన్నతిని పొందగా వారిని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు అభినందించారు. పదోన్నతి పొందిన సిబ్బంది గురించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పట్టుదల, నిబద్ధత, విధేయత కారణంగా ఈ పదోన్నతి సాధితమైందని తెలియజేశారు.ఇది వారి వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా, కృష్ణాజిల్లా పోలీస్ శాఖ మౌలిక విలువలైన ప్రజల సేవ, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రేరణగా ఉందని తెలిపారు.పదోన్నతి మరింత బాధ్యతలను పెంచుతుందని, ఇప్పటివరకు విధినిర్వహణలో మీరు కనబరిచిన ప్రతిభ అనుభవం మునుముందు మరిన్ని కేసుల చేదనకు ఉపయోగ పదుతుందని తెలిపారు.కృష్ణాజిల్లా పోలీస్ శాఖకు మీ యొక్క సేవలు మరింత అందజేస్తూ నేరచేదనలో గాని, ప్రజా సంరక్షణలో గాని, శాంతి భద్రతలను రక్షించడంలో ప్రముఖ పాత్ర పోషించాలని తెలిపారు.

## కమ్మన మూల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు రూ.25 వేలతో సామాగ్రి అందజేత



**నాగాయలంక సెప్టెంబర్10 మేజర్ న్యూస్ :** కమ్మనమూల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కావలసిన భోజనం ప్లేట్లు, డైరీలు,ఐడెంటి కార్డులను సదరు పాఠశాలలు సోషల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న మేడా.బాబ్జి మాస్టార్ వారి తల్లితండ్రుల క్రీర్తి శేషులు,మేడ నారాయణరావు,మునిమ్మ జ్ఞాపకార్థం అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సనకా శ్రీకాంత్, అన్నపరెడ్డి రామారావు, కాంప్లెక్స్ చైర్మన్ ఇంకొల్లు.చంద్రశేఖర్, విచ్చేసి తదానంతరం మేడా బాబ్జి మాస్టర్ను అభినందించి, సత్కరింనారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎస్ఎంసి చైర్మన్ కే దుర్గా భవాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుంగల విశాలి,బోడ్డు.విజయ్, నక్కా.విజయ్ బాబు,పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పామర్రు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కుమార్ రాజా లబ్ధిదారులకు అందజేశారు. పెదపారుపూడి మండల పరిధిలోని వింజరంపాడు గ్రామానికి చెందిన మేడేబోయిన శివ శ్రీలక్ష్మి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 37,378 రూపాయలు చెక్కును పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ రాజా ప్రస్తుతం శ్రీ లక్ష్మి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి వివరాలను తెలుసుకున్నారు. అలాగే తోట్లవల్లూరు మండలం పాముల లంక గ్రామానికి చెందిన జెట్టి రాజేశ్వరి కి 15వేల రూపాయల చెక్కును లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకూ యూరియా అందిస్తాం.. జిల్లా కలెక్టర్







**పెదమద్దాలి: సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** ప్రతి రైతుకూ సరిపడా యూరియా అందిస్తామని, సరఫరాపై ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు భరోసా ఇచ్చారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పామర్రు మండలంలోని పెదమద్దాలి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని ఆకస్మిక తనిఖీ చేసి యూరియా పంపిణీ స్థితిగతులపై రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఎకరానికి కనీసం అరకట్ట లేదా కట్ట యూరియాను అందించాలని ఈ సందర్భంగా రైతులు కలెక్టర్ ను కోరారు. ఈ క్రమంలో ఆయన గత వారంలో జరిగిన యూరియా పంపిణీ వివరాల జాబితాను పరిశీలించి ఇప్పటి వరకు ఎంత పంపిణీ చేశారు, ఇంకా ఎంత అవసరం ఉంది తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సొసైటీ కింద ఉన్న పెదమద్దాలి, బల్లిపర్రు, కురుమద్దాలి, ఉరుటూరు వంటి నాలుగు గ్రామాలకు ఇప్పటి వరకు 159 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేశామని, ఇంకా 40 మెట్రిక్ టన్నుల యూరియా ఇండెంట్ పెట్టామని అధికారులు తెలిపారు. రెండు రోజుల్లో ప్రతిపాదించిన యూరియాను సొసైటీకి తప్పనిసరిగా సరఫరా చేస్తామని, ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రతి రైతుకూ సరిపడా యూరియాను సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, తహసిల్దార్ రవికాంత్, మండల వ్యవసాయ అధికారి శివ నాగరాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు, సొసైటీ సెక్రెటరీ తదితరులు కలెక్టర్తో పాటు ఉన్నారు.

# ఎరువుల కొరత పేరుతో వైసీపీ డ్రామాలు మానుకోవాలి

### గొర్రెపాటి గోపీచంద్, కుంచే నాని



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మార్కెట్ యార్డు లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్, కుంచే నాని లు బుధవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశం మాట్లాడుతూ వైసీపీ ఢిల్లీలో కాళ్ల బేరం చేస్తూ ఏపీలో వీధి నాటకాలాడుతోంది అన్నారు. దేశ వ్యాప్తంగా యూరియా కొరత సమస్యగా మారింది...ఎరువుల సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుంది.సిఎం చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పాటు కేంద్ర మంత్రితో మాట్లాడి 50 వేల టన్నులు ఏపీకి కేటాయించేలా సక్సెస్ అయ్యారు. రైతులకు సమస్యలు ఎదురుకాకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతూ ముందుకు సాగుతోంది. ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి మీకే మా మద్దతు అని ఢిల్లీలో కాళ్లు పట్టుకున్నారు.ఇక్కడేమో నిరసనల పేరుతో డ్రామాలేసుకుంటున్నారు అని మండిపడ్డారు.వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖను పూర్తిగా మూసేశారు.ఎరువులు, పురుగు మందుల నుంచి సూక్ష్మపోషకాలు, బిందు తుంపర్ల సేద్యం, యాంత్రీకరణ వరకు అన్నింటిని మూలనపెట్టేసినోళ్లు ఈ రోజు మాట్లాడుతున్నారు.గత వైసిపి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు ఆర్నెల్లకు కూడా నగదు చెల్లింపులు లేవు తరుగు, నెమ్ముల పేరుతో రైతుల నుంచి అదనంగా ధాన్యం వసూలు చేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో మన ఏపీని దేశంలోనే రెండో స్థానంలో నిలిపి,ఇప్పుడు అన్నదాతల సమస్యలు అంటూ జగన్ ముఠా చేసే డ్రామాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు అన్నారు.మచిలీపట్నం నియోజకవర్గం లో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లబనేని బాలసౌరి ల సహకారంతో 750 టన్నులకు పైగా యూరియా సరఫరా అన్ని ఆర్ బి కే,సొసైటీల ద్వారా ఇప్పటివరకు అందించామని, మచిలీపట్నంలో ఎక్కడ యూరియా కొరత లేదని, డ్రామాలాడే పేర్ని నాని, తన కుమారుడు కిట్టూలు యూరియా కొరత అంటూ మచిలీపట్నంలో ధర్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. జిల్లా కలెక్టర్ రైతులందరికీ యూరియా అందించే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కూడా అధికారులతో చేయించుతున్నారు అన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర,ఎంపీ వల్లభనేని బాలసౌరిల సహకారంతో రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎరువుల కొరత రానివ్వము అన్నారు. వైసీపీ నాయకులు ఆర్డీఓ, కలెక్టర్ల కార్యాలయల వద్ద ధర్నాల పేరుతో డ్రామాలు చేసి ఎరువుల గురించి మాట్లాడటం విచిత్రంగా ఉంది అన్నారు. ఢిల్లీలో కాళ్లు పట్టుకుంటూ ఏపీలో డ్రామాలేస్తున్న వైసీపీ తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.ఇప్పటికైనా డ్రామాలు ఆపాలని హితవు పలుకుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పి. వి. ఫణి కుమార్, ఆళ్ల మాధవ, పంచకర్ల శివాజీ గణేష్,జె. రవి, ఏ. వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో టీకాలు వేయండి.. పశు వ్యాధులను అరికట్టండి..



### ఈనెల 15 నుండి నెల రోజుల పాటు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

### అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** గాలికుంటు వ్యాధి సోకకుండా ప్రతీ రైతు తమ పశువులకు నివారణ టీకాలను అందించి, పూర్తిస్థాయిలో వ్యాధిని అరికట్టి పశు సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పశు సంపదను పెంచడంతో పాటు వాటి ఆరోగ్య పరిరక్షణకు పశు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా ఈనెల 15వ తేది సోమవారం నుండి అక్టోబర్ 15వ తేదీ నెల రోజుల పాటు పశువులకు గాలికుంటువ్యాధి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని నిర్దేశించిన గడువులోగా పూర్తిచేసేందుకు చౌరవచూపాలన్నారు. నాలుగు నెలల వయసు దాటిన పశువులకు తప్పని సరిగా గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. వ్యాధి వలన పాల ఉత్పత్తి, పని సామర్థ్యం తగ్గి రైతుకు ఆర్థిక నష్టం, పాలు త్రాగే దూడలలో మరణాలు సంభవిస్తాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1 లక్ష 96 వేల 500 గాలికుంటువ్యాధి నిరోధక డోస్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని 314 హాబిటేషన్లలో ఈ టీకాలు వేసేందుకు 41 బృందాలను ఏర్పాటుచేయడం జరిగిందని. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. ఎం.హనుమంతరావు, డిప్యూడి డైరెక్టర్ కె. చంద్రశేఖరావు, సహాయ సంచాలకులు ఎం. వెంకటేశ్వరావు, సుజిని పాల్గొన్నారు.

# వ్యర్థపదార్థాలతో రహదారి నిర్మాణం





## ఆగ్రహం వ్యక్తం చేస్తోన్న స్థానికులు

**నాగాయలంక, మేజర్ న్యూస్ :** నాగాయలంక మండల పరిధిలోనిమర్రిపాలెం వద్ద నుండి నాగాయలంక గ్రామంలోని పశువుల హాస్పిటల్‌కి వెళ్ళు ప్రధాన రహదారి నుండి టర్నింగ్‌లో మెయిన్ రోడ్డు వద్ద మురికి కాలువ వద్దగల తూములు, రిపేరుతో గతంలో నాగాయలంక గ్రామపంచాయతీ కాంట్రాక్టర్ అచ్చట ఉన్న రోడ్లు తొలగించారు. అప్పటి నుండి ఇప్పటివరకు రోడ్డు వేయక పోవటం చేత ప్రమాదాలు యథేచ్ఛగా జరుగుతు న్నాయని, గ్రామస్తులు అధికారులకు ఎన్నిసార్లు తెలియపరిచిన సమస్య పరిష్కారం కాకపోవ డంతో, స్థానికులు **నేటి దినపత్రిక సూర్య** దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ **నేటి దినపత్రిక సూర్య**లో కూడా ప్రచురించడంతో, ఎట్టకేలకు అధికారులు విషయంను గ్రహించి నూతన కాంట్రాక్టర్‌తో పనిచేయించారు. కాంట్రాక్టర్ మట్టితో కలిసిన కంకరు మెటీరియల్‌ను, రోడ్డుపైన ఉన్న మట్టిని తీయకుండా దానిపైనే తాత్కాలికంగా సిమెంట్ రోడ్డు నాసిరకం మెటీరియల్‌తో డిపార్ట్మెంట్ వారు పంచాయతీరాజ్ శాఖ వారు వర్షంలో రోడ్డు నిర్మాణం జాయింట్ కలిపి వేశారు. ఆర్ అండ్ బి వారి రోడ్డును సైతం పగలగొట్టి కలిపి వేశారు. హడావుడిగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వేసిన ఈ రోడ్డు మాత్రం ఎంత కాలం ఉంటుందోనని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించండి..








## నగరంలోని రోడ్లన్నిటిలో గుంతలు లేకుండా చర్యలు తీసుకోండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, నగరంలోని రోడ్లన్నిటిలోనూ గుంతలను పూడ్చాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఏఎస్ రామారావు రోడ్, క్రీస్తురాజు పురం, లొయోల కాలేజ్ రోడ్, పంట కాలవరోడ్, పటమట ప్రాంతాలన్నీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కంపాక్టర్ బిన్ లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, నగరంలోని రోడ్లన్ని టిలోనూ గుంతలు పూడ్చాలని, ఎప్పటికప్పుడు గుంతలు లేని నగరంగా విజయవాడను ఉంచాలని, అభివృద్ధి కార్యక్రమాలైనా, మరమ్మతులైన చేపట్టినప్పుడు ఖచ్చితంగా బ్యారిగేట్లు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, బ్యారిగేట్లు లేనిదే పనులు చేపట్ట రాదని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల్లోని డివైడర్ల వద్ద సక్రమంగా పారిశుధ్య నిర్వహణ జరిపించాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, అధికారులను ఆదేశించారు. తదుపరి పటమట లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతుల్ని కల్పించాలని, వసతుల్లో ఎటువంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని, ఆహారంలో నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



## రామలింగేశ్వరరావు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**పామర్రు మేజర్ న్యూస్ :** రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్, మొవ్వ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వర రావు పుట్టినరోజు వేడుకలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొవ్వ మండలంలో పార్టీ పటిష్టతకు ఎనలేని కృషిచేసిన రామలింగేశ్వరరావు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందకరమన్నారు. ఆయన సేవలను గుర్తించిన తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించారని పేర్కొన్నారు. ఆ పదవికి రామలింగేశ్వర రావు వన్నె తేవడంతో పాటు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరరావుతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్లజోడుల పంపిణీ



**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలంలోని కొండూరు, రామిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్లజోడుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు తొండపు దశరథ జనార్దన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా ఉంటేనే జీవితం వెలుగులు నింపుతుంది. మానవసేవే మాధవసేవ అనే తత్వంతోనే జయప్రద ఫౌండేషన్ ఏర్పడి, పేదవాడి గడప వద్దకే కార్పొరేట్ వైద్యం అందించడం మా కర్తవ్యం అని అన్నారు. కంటి చూపు లేని చీకట్లలో వెలుగులు నింపాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో, గ్రామస్తుల కళ్లలో ఆనందబాష్పాలు మెరుస్తూ, వారి ముఖాల్లో వెలసిన చిరునవ్వులు ఫౌండేషన్ సేవా భావనకు నిదర్శనమయ్యాయి అని అన్నారు. ఈ సందర్భంలో అమరావతి కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ వేణు నాదెళ్ల, సర్జన్ డాక్టర్ శైలజ కేతినేని, డాక్టర్ వరుణ్, డాక్టర్ రమ్య, ఫౌండేషన్ సి.ఓ.ఓ చాముండేశ్వరి జిల్లా దిశ కమిటీ సభ్యురాలు మన్నే కళావతి, తోట నాగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొని జయప్రద ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ప్రజల కళ్లలో వెలుగులు నింపిన జయప్రద ఫౌండేషన్ కార్యక్రమం, మానవత్వానికి అద్దం పట్టిన ఘట్టంగా నిలిచింది వారు అన్నారు.





## మేకావారిపాలెంలో యూరియా పంపిణీ

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మేకావారిపాలెం సొసైటీ పరిధి లోని రైతులకు బుధవారం యూరియాను పంపిణీ చేశారు. మేకావారిపాలెం సొసైటీకి 20 టన్నుల (445 బస్తాలు) యూరియా రాగా ఉదయం పంపిణీ చేపట్టారు. బుధవారం పి ఏ సీ ఎస్ వద్ద ఇరవై టన్నులు యూరియాను క్రమపద్ధతిలో విక్రయించారు. పీఏసీఎస్ చైర్మన్ గుత్తికొండ వంశీకృష్ణ, సభ్యులు వక్కలగడ్డ శివరామకృష్ణ చిటికినేని శ్రీనివాసరావు, సీఈవో కోరు కొండ శ్రీనివాసరావు అగ్రికల్చర్ అసిస్టెంట్లుల కొలుసు శ్రీనివాసరావు, నాగబాబు వీఆర్వో,ఆర్ ప్రశాంత్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, రమేష్ బాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## హిందూ న్యాయవాదుల ధర్మ సమ్మేళన్నాని జయప్రదం చేయండి




**జగ్గయ్యపేట సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** ఈ నెల 14 న విజయవాడ శ్రీ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో పూజ్య స్వామీజీల ఆధ్వర్యంలో జరుపబోవు హిందూ న్యాయవాదుల ధర్మ సమ్మేళనంను జయప్రదం చేయ వలసినదిగా జగ్గయ్యపేట న్యాయవాదులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించబడాలని అలాగే హిందూ ధర్మంపై జరుగు అన్యాయపూరిత దాడులు ప్రతిఘటించాలని వారు నినాదించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సామినేని వెంకటేశ్వరావు,వసుపులేటి సత్య శ్రీనివాసరావు,గోనెల వెంకటేశ్వర్లు, టి.ఎల్.నరసింహారావు అన్నెపాగ ప్రఫుల్ల శ్రీకాంత్, గండికోట శ్రావణ్ కుమార్, డి.కృష్ణ, రవి, మహంతి, అంకమ్మ రాజు,చిన్న గాంధీ, గురువులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** మండలంలో గౌరవరం గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు "లయన్స్ ఇంటర్నేషనల్." ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై శిక్షణ ఇవ్వటం జరిగింది. శిక్షణకర్తగా లయన్స్ ఇంటర్నేషనల్ గ్యాస్ వైస్ చైర్మన్ లయన్ డాక్టర్ యర్రంరెడ్డి గాంధీ వ్యవహరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలు సాధించడం కొరకు పాఠశాల స్థాయి నుండి మంచి ప్రణాళికతో క్యారెక్టర్ ను నిర్మించుకోవాలని సమాజానికి, ఈ దేశ భవిష్యత్తుకు, కుటుంబానికి ఉపయోగపడే విధంగా ఎదగాలంటే మంచి క్రమశిక్షణ, కృషి, పట్టుదల ఉండాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని, జీవిత లక్ష్యం సాధించుట కొరకు నిరంతరం కృషిని కొనసాగించాలని, మానసిక ఉద్రేకాలను అదుపులో ఉంచుకోవాలని, చెడు అలవాట్లకు ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గెలుపును ఓటమిని రెండిటిని సమానంగా తీసుకోవాలని, ఓటమి వచ్చినప్పుడు కృంగిపోకూడదని లక్ష్యాన్ని చేరేవరకు నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ సెక్రటరీ చెరుకుమల్లి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గద్దె సూర్యకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు మహేశ్వర వెంకటేశ్వరరావు, పూసపాటి కవిత, రాజేష్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి


**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** కిషోర్ బాలికలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ డి మేరీ అన్నారు. మండలంలోని కవుతరం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఐసిడిఎస్ కవుతరం సెక్టార్ పరిధిలో సంకల్పం కార్య క్రమంలో భాగంగా కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషక ఆహారం, రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి సూపర్వైజర్ మేరీ కిషోర్ బాలికలకు వివరించారు. కౌమార్య దశలో పౌష్టికాహారం తీసుకుంటే తల్లిదశలో రక్తహీనత లేకుండా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పి అమూల్య, హెల్త్ సూపర్వైజర్ మహంకాళరావు, ఆశా వర్కర్లు, 8 కేంద్రాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ వల్ల 30 లక్షల ఆస్తి నష్టం



**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** మండలంలో చిల్లకల్లు గ్రామంలోని శ్రీ వినాయక ఆటోమొబైల్స్ లో రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణం గా ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో దాదాపు 30 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించిన జగ్గ య్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఊ. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ"షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. యజమానులకు సుమారు 30 లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగింది. ఈ నష్టాన్ని అంచనా వేయించి వారికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం ఆదించేలాగా ఇన్సూరెన్స్, ఇతర సహాయాలు అందేలా చర్యలు తీసుకుంటాను అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణిప్రభాకరరావుకు నివాళులు, విద్యాభివృద్ధికి సహాయం



చల్లపల్లి, మేజర్ న్యూస్ : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత కొక్కిలిగడ్డ మణిప్రభాకరరావు మాస్టారు 78వ జయంతి సందర్భంగా వక్కలగడ్డలోని వారి స్వగృహంలో వారి చిత్రపటం వద్ద గ్రామ ప్రముఖులు, శిష్యులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళితవాడలోని ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధికి మాస్టారి సోదరుడు కొక్కిలిగడ్డ శివరామకృష్ణ రూ. 5వేలను వితరణగా అందచేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రమ కులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, దాసి సీతారామరాజు, ఓగిరాల నాగమల్లేశ్వరరావు, అల్లూరి బాబూరావు, గోగినేని రత్తయ్య, పాలడుగు పిచ్చేశ్వరరావు, దాసరి గోవిందరావు, గోపాలకృష్ణ, దేవభక్తుని ప్రసాద్, కందిమళ్ల వెంకటేశ్వరరావు, శిష్యులు నడకుదిటి శ్రీనివాసరావు, అడ్డాడ చంద్రయ్య, తులసి, శ్రీహరి, గోపి, తేజ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు ఆందోళన చెందొద్దు

### కావలసినంత యూరియా రైతులందరికీ సరఫరా చేస్తాం

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**చల్లపల్లి మేజర్ న్యూస్ :** జిల్లాకు కావలసినంత యూరియా రైతులందరికీ సరఫరా చేస్తామని, ఎవరు ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ చల్లపల్లి మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ జరుగుతున్న యూరియా పంపిణీ కార్య క్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడా రు. యూరియా స్థితిగతులపై రైతులఅభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు. జిల్లాలో యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతుందని, రైతులకు కావల సినంత యూరియాను తెప్పిస్తున్నామని, రైతులందరికీ పంపిణీ చేస్తామని, ఎవరూ కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. యూరియా పై రైతులు ఎక్కువగా ఆధారపడి ఉండరాదని, ఎక్కువ యూరియా వాడితే చేను దెబ్బతింటుందని తెలియజేశారు. కొన్ని దేశాల్లో పురుగుమందులు వాడిన పంటలను కొనుగోలు చేయడం లేదని చెప్పారు. రైతులందరూ ప్రకృతి సేద్యం వైపు దృష్టి సారించాలని అందుకు అవసరమైన అవగాహనను కల్పిస్తామని చెప్పారు. జిల్లాలో చాలామంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని బాగా ఆదాయం పొందుతున్నారన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల సందర్భంలో ప్రకృతి వ్యవసాయం చేసిన పొలాలతోపాటు ఎరువులు వేసిన పొలాలు మునిగాయని, తదుపరి ప్రకృతి వ్యవసాయం చేసిన రైతు తాను తయారు చేసుకున్న పంచగవ్య వంటి ప్రకృతి మందులను వినియోగించడం వలన దిగుబడి బాగా వచ్చిందని, ఎరువులు వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని కలెక్టర్ రైతులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంఘంలోని యూరియా సరఫరా పంపిణీ రికార్డులను పరిశీలించి మండల వ్యవసాయ అధికారి, సహకార సంఘం కార్యదర్శి తో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహకార సంఘంలో గాని, ప్రైవేట్ డీలర్ దగ్గర గాని యూరియా బస్తాలు ఇచ్చినప్పుడు రైతుల వివరాలను ఆన్లైన్లో వెంటనే నమోదు చేయాలని యూరియా దుర్వినియోగం కాకుండా చాలా జాగ్రత్తగా పంపిణీ చేయాలన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ జిల్లా కలెక్టర్కు వివరిస్తూ మండలానికి 290 మెట్రిక్ టన్నుల అవసరం ఉందని, ఇప్పటివరకు 60 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని మిగిలిన యూరియా కూడా సరఫరా చేయాలని కోరారు. యూరియా పొంది న రైతుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా లేదా అని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్, వ్యవసాయ శాఖ ఏడి శ్యామల మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, సహకార సంఘం కార్యదర్శి రమేష్, విఆర్ఓ శ్రీనివాసు, వి ఏ ఏ లు నిహారిక, యువ శ్రీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## సంకల్ప పదిరోజుల అవగాహనా కార్యక్రమం





**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** చిల్లకల్లు ప్రాజెక్టు ఐసిడి ఎస్సిడిపిఓ సత్యవతి, ఎసిడిపిఓ సరళ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని సంకల్ప పది రోజులు అవగాహనా కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో భాగంగా సిడిపిఓ సత్యవతి మాట్లాడు తూ బాల్యవివాహాల గురించి, బాల్యవివాహాల చట్టాల గురించి, పెళ్లి వయసు గురించి ఆమె వివరించడం జరిగింది. డిస్టిక్ కో ఆర్డినేషన్ ఆఫీసర్ లక్ష్మీ భార్గవి మాట్లా డుతూ మిషన్ వాత్సల్య గురించి చైల్డ్ మ్యారేజ్ గురించి హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి, చట్టాల గురించి మహిళల చట్టాల గురించి ఆమె వివరించడం జరిగింది. డిసిపిఓ రాజేశ్వరరావు మాట్లాడుతూ పోక్సో చట్టం గురించి గృహింస చట్టం గురించి ఆయన వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ నుంచి స్వప్న,ఆశ, లాయర్ కిరణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రజనీ,వెంకట కుమారి,డాక్టర్ నాగరాణి,అంగన్వాడీ కార్యకర్తలు, కిషోర్ బాలికలు, తల్లులు,గర్భవతులు బాలింతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనాన్ని రూ.26వేలు ఇవ్వాలి..








**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. పట్టణంలోని డివిఆర్ నగర్ లో గల సిఐటియు కార్యాలయంలో జగ్గయ్యపేట సిఐటియు మండల 8వ మ హాసభ సిఐటియు మండల అధ్యక్షురాలు డి సుధారాణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంక టేశ్వరరావు సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ కమల పాల్గొన్నారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కేంద్రాల్లోని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రతిపాదించిన లేబర్ కోడ్ లు కార్మికులను, ఉద్యోగులను మరింత అభద్రత లోకి నెట్టిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అన్ని కార్మిక సంఘాలు కోరుతు న్నాయి అన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, సమాన పనికి సమాన వేతనం, స్కీం వర్కర్లను, కార్మికులకు గుర్తించి, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, పంచాయతీ, ఆటో, ముఠా, ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్, హాకర్స్, వంటి అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అంగన్వాడి ఆశ తదితర రంగాల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.

**సిఐటియు నూతన మండల కమిటీ ఎన్నిక**

సిఐటియు 8వ మండల మహాసభ సందర్భంగా సిఐటియు జగ్గయ్యపేట మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా డి సుధారాణి, సిఐటియు మండల కార్యదర్శిగా షేక్ గౌస్ మియా, మండల సిఐటియు మండల కోశాధికారిగా బత్తుల బుజ్జి లతోపాటు మరో 21 మంది మండల కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు సోమోజు నాగమణి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ అల్లాబీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పారా ఎలకమ్మ, బత్తుల గుణసుందరి, షేక్ బాజీ పద్మ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి ఇబ్బంది కలిగించే విధమైన ఫ్లెక్సీలు ప్రింట్ చేయరాదు

## ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ మెంబర్స్‌తో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి. నాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌చార్జ్ ఇన్స్పెక్టర్ వి. వెంకటేశ్వరరావు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ముఖ్యమైన మార్గదర్శకాలు, చట్టపరమైన బాధ్యతల గురించి, పోలీస్ వారి ఆదేశాలు మీరిస్తే చట్ట ప్రకారమైన చర్యలు ఎలాంటి ఎదుర్కోవాల్సి వస్తుందో హెచ్చరించారు. ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొన్ని చోట్ల వివాదాస్పద వ్యాఖ్యలతో కూడిన ఇబ్బందికర ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వలన తలెత్తిన వివాదాలు, గొడవలు గమనించడం జరిగింది. ఏ మతాన్ని గాని, కులాన్ని గాని, ప్రాంతాన్ని గాని, ఒక వర్గాన్ని గాని, వ్యక్తులను గాని కించపరిచే వ్యాఖ్యలతో కూడిన ఫ్లెక్సీలు తయారు చేయవద్దు. ఒకవేళ మీ వద్దకు వచ్చి ఎవరైనా వ్యక్తిగత దూషణలు, విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో కూడిన ఫ్లెక్సీలను ప్రింట్ చేయమని అడిగితే వెంటనే నిరాకరించండి. ఆ విధమైన వ్యాఖ్యలతో కూడిన ప్రింట్ చేసిన ఫ్లెక్సీల వల్ల ఏవైనా అల్లర్లు, సంఘర్షణలు, సామాజిక అవస్థలు చోటుచేసుకున్నట్లయితే, పూర్తిగా బాధ్యత ఫ్లెక్సీ ప్రింటర్స్ నిర్వాహకులపై ఉంటుందని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని తెలిపారు. సమాజానికి ఇబ్బంది కలిగించే విధమైన ఫ్లెక్సీలు ప్రింట్ చేయరాదు. ఫ్లెక్సీలు ఆర్డర్ ఇచ్చిన వ్యక్తి యొక్క పూర్తి సమాచారం అనగా వారి చిరునామా, ఇతర వివరాలు అన్నిటిని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. ప్రతి ఫ్లెక్సీ ప్రింటింగ్ ఆఫీసులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ప్రింట్ చేసిన ఫ్లెక్సీలో ప్రింటింగ్ సంస్థ యొక్క లోగో తప్పనిసరిగా ముద్రించాలి. పోలీసు వారి యొక్క సూచనలు పాటిస్తూ, ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ సభ్యులు సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో శాంతి భద్రతల స్థాపనకు మీ వంతు సహకారం అందిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. ఫ్లెక్సీల ప్రింటింగ్ విషయంలో గానీ, అందులో ముద్రించే పదాల విషయంలో గానీ జాగ్రత్తగా ఉంటామని తెలిపారు. వ్యక్తిగత దూషణలు, వివాదాస్పద వ్యాఖ్యలతో కూడిన ఫ్లెక్సీలు ప్రింట్ చేసే విషయంలో నిరాకరిస్తామని, పోలీసువారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. శాంతి భద్రతల స్థాపనలో పోలీస్ వారికి సహాయకారిగా ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ సభ్యులు కూడా ఉంటారని వాగ్దానం చేశారు.








## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999



## జగ్గయ్యపేట పురపాలక సంఘం – ఎన్టీఆర్ జిల్లా,
## ఇ-ప్రొక్యూరుమెంట్ టెండర్ నోటీసు

Roc.No.45/2025 /E1, **Dt:10.09.2024**

జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో 2 పనులకు గాను APCRDA 2025 నిధులతో రూ. 16.45 లక్షల తో సి.సి. రోడ్లు , 110 mm HDPE పైప్ లైన్ లు మరియు 4 పనులకు గాను సాధారణ నిధులతో రూ. 13.57 లక్షల తో సి.సి డ్రెయిన్, క్రొత్త వాల్వ్ పిట్స్ మరియు మహీంద్రా 275 ట్రాక్టర్ ఇంజన్ రిపేరు చేయుటకు మరియు 15 వ ఆర్థిక సంఘ నిధులతో రూ. 10.00 లక్షల తో క్రొత్త ప్రీ కాస్ట్ స్లాబ్స్ మరియు 3 సీటర్స్ బెంచ్ లు 84 నంబర్లు. కావున సదరు ఇ-ప్రొక్యూరుమెంటు టెండర్లను కోరబడుచున్నవి. కావున సదరు ఇ-ప్రొక్యూరుమెంటు టెండర్లను ది.11.09.2025వ తేది ఉదయం గం.11.00 నుండి ది.17.09.2025వ తేది మధ్యాహ్నం 3.00 వరకు మరియు 1 పనికి గాను APCRDA 2025 నిధులతో రూ. 76.61 లక్షల తో సి.సి డ్రెయిన్ ఇ-ప్రొక్యూరుమెంటు టెండర్ ను ది.11.09.2025వ తేది ఉదయం గం.11.00 నుండి ది.25.09.2025వ తేది మధ్యాహ్నం 3.00 వరకు https://tender.apeprocurement. gov.in/ద్వారాదాఖలు చేసుకోనవలసినదిగా తెలియజేయడమైనది.

-/Sd
Commissioner,
Jaggayyapet Municipality.